NS – 117

I Semester B.A./B.Sc./B.Com./B.B.A./B.C.A./B.H.M./B.Sc. (FAD)
Examination, Nov./Dec. 2016
(Freshers+Repeaters) (2014-2015 and Onwards) (CBCS)

# LANGUAGE TELUGU – I

## Classical Poetry, Prose and Grammar

Time : 3 Hours Max. Marks : 70

I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాయునది. (10×1=10)

1) నన్నయ ఎవరియాస్థానమున నుండెను.

1) మనుమ సిద్ధి 2) రాజరాజ నరేంద్రుడు
3) ప్రోలయ వేమారెడ్డి 4) శ్రీకృష్ణదేవరాయలు

2) 'గో వ్యాఘ్ర సంవాదము' పద్య భాగమును రచించిన కవి.

1) నాచన సోమనాథుడు 2) శ్రీనాథుడు
3) అనంతామాత్యుడు 4) ఎఱ్ఱన

3) తిక్కనకు గల బిరుదము

1) కవిసార్వభౌముడు 2) కవిబ్రహ్మ
3) ఆదికవి 4) శబ్దశాసనుడు

4) శ్రీ నాథుడు ఏ కాలమునకు చెందినవాడు ?

1) 1180 – 1470 2) 1080 – 1140
3) 1380 – 1470 4) 1500 – 1600

5) 'ఇంత నిష్కపటుల నిట్టి ధీరమతుల నెఱుగ నేను' అని పలికినది.

1) సింహము 2) పులి
3) దూడ 4) గోవు

6) చంపకమాలకు గల గణములు

1) భరనభభరవ 2) మసజసతతగ
3) సభరనమయవ 4) నజభజజజర

7) 'తెలుగు సామెతలు' పాఠ్య భాగమును రచించినది.

1) జి.వి. కృష్ణారావు 2) అప్పజోడు వెంకట సుబ్బయ్య
3) నాయని కృష్ణకుమారి 4) రాయప్రోలు సుబ్బారావు

P.T.O.

Scanned by CamScanner

8) జి.వి. కృష్ణారావు రచన
   1) షట్పది
   2) వ్యాసమంజరి
   3) చైత్రరథం
   4) రామాయణ పాత్రలు

9) రాయప్రోలు సుబ్బారావు రచించిన మీ పాఠ్యభాగము
   1) తెలుగు సామెతలు
   2) కవిత్వాభిరుచులు ప్రాతవీ–క్రొత్తవీ
   3) కన్ను
   4) వేమన

10) లతావిటపమున ఏ కావలి తగులు కొన్న దన్న మిషత్ ఊర్వశి చూచిన యోర చూపు ఎవరి హృదయమును కలవర పెట్టినది ?
   1) ఇంద్రుడు
   2) చంద్రుడు
   3) మన్మథుడు
   4) పురూరవుడు

**(3×4=12)**

II. ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయునది.

1) శతపుత్రులు గల ధన్యులకైన నవిష్ణుడగుతనూజుడు గలడే.
2) మణికల్గవె మాంసము లొండుచోట ?
3) వారణాసిపై గ్రోధించిన విశ్వ భర్త కోపింపడొకో ?
4) నోటి నవ్వుకంటె కంటి నవ్వు తీవ్రమైనది.
5) ఆ మహానుభావుడు ఆంధ్రులకు పాస్యుడు అమృతప్రదాత.

**(2×8=16)**

III. ఈ క్రింది ప్రశ్నలలో **పద్యభాగము** నుండి **ఒక** దానికి **గద్యభాగము** నుండి **ఒక** దానికి సమాధానము వ్రాయునది.

**పద్యభాగము**

1) భీముని బలపరాక్రమములను వివరించునది.
2) గో వ్యాఘ్ర సంవాదము వివరించునది.

**గద్యభాగము**

3) తెలుగు సామెతలను వివరించునది.
4) కంటి చూపును వివరించునది.

IV. ఈ క్రింది ప్రశ్నలలో **పద్యభాగము** నుండి **రెండింటికి** గద్యభాగము నుండి **రెండింటికి** సంక్షిప్తముగ సమాధానము వ్రాయునది.

**(4×3=12)**

**పద్యభాగము**

1) వినత, కద్రువలు పన్నిదమాడిన విధము వివరించునది.
2) పార్వతీదేవి వ్యాసునకు భిక్ష పెట్టిన విధము వివరించునది.
3) గోవు తెగువకు ఆశ్చర్యపడి పులి పలికిన పలుకులను వివరించునది.

Scanned by CamScanner

గద్యభాగము

4) వేమన వర్ణ వ్యవస్థను ఖండించిన విధము వివరించునది.
5) ఆంధ్ర కవుల కవిత్వాభిరుచులను పేర్కొనునది.
6) తిక్కన కంటి వర్ణనలను వివరించునది.

(1×5=5)

V. ఈ క్రింది పద్యములలో ఒక దానికి భావము వ్రాయునది.

1) ఎట్టు పురాణముల్ దియు నెన్మిది జెప్పితి ? వెట్టు వేదముల్
గట్టితి వేర్పఱించి ? నుడి కారము సొంపెసలారా భారతం
బెట్టు రచించి ? తీవు ఋషివెట్టయి ? నొక్కడినంబు మాత్రలో
బొట్టకు లేక తిట్టెదవు పుణ్యగుణంబుల రాశి గాశికిన్ ?

2) మును మును బుట్టె నాకు నొక ముద్దుల పట్టి, యతండు పుట్టియే
డెనిమిది నాళ్ళ పాటిగల, డింతియ పూరియు మేయనేర, డే
జనికడు పారజన్ గుడిపి చయ్యన వచ్చెద, నన్ను బోయి ర
మ్మని సుకృతంబు గట్టి కొన వన్న ! దయాగుణముల్ల సిల్లగన్.

(3×3=9)

VI. a) ఈ క్రింది వానిలో **మూడింటికి** వ్యాకరణ కార్యములు వ్రాయునది.

1) ఇట్లనియె
2) ఎఱిగి యెఱిగి
3) నెమరు వెట్టు
4) తోరపు భీతి
5) అమ్మాట

(1×3=3)

b) ఈ క్రింది పద్య పాదమునకు గణ విభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్య పాదమో తెలుపునది.
వీకన్ వేళ యతిక్రమించె గుడువన్ విచ్చేయుమా! క్రమ్మఱన్.

(1×3=3)

c) ఈ క్రింది పద్యము నందలి **అలంకారమును** వివరించునది.
అనిన బులి గోవు పై నె
త్తిన కేలును, భీషణాకృతియు బటమున వ్రా
సిన చిత్తరు రూపు విధం
బున ఖచరుల కద్భుతంబు పొదలగ నుండెన్.

---

Scanned by CamScanner